


**సహృదయం తో.... రోడ్డు ప్యాచ్ వర్క్ చేసిన కాంట్రాక్టర్**


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 17 బుధవారం సంపుటి : 29 సంచిక : 215


# బీట్ గార్డ్ పై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆగ్రహం




- టోపీని నిర్లక్ష్యంగా విసిరేసిన అధికారి
- అడవికి వెళ్లిన మహిళలపై అసభ్య దూషణ
- క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం

అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబరు 16): అడవికి వెళ్లిన మహిళల పైనా, దేవాలయాలకు వెళ్లిన భక్తుల పైనా అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని ప్రజలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అల్లినగరం బీట్ అధికారి లక్ష్మీనారాయణ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్యక్షత న జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని కొమరోలు, అల్లినగరం ఫారెస్ట్ బీట్ లో పనిచేస్తున్న బీట్ గార్డు లక్ష్మీనారాయణ అడవికిలో బిక్కికాయలు, సీతాఫలాలు కోసుకుని ఊరురా తిరిగి అమ్ముకునే మహిళల పైనా, మండలంలోని మందలపాయ దేవాలయం,మాధవదేవాలయాలకు వెళ్లే భక్తులను ఆసభ్య పదాలతో వేధిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి తెలిపారు. సమావేశానికి వచ్చిన గార్డ్ లక్ష్మీనారాయణను ఎమ్మెల్యే ప్రశ్నించగా, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఎర్రచందనం దొంగలను పట్టుకోకుండా పేదలపై ప్రతాపం ఏంటని అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.ఆనంతరం గార్డ్ టోపీని విసిరేసి కూర్చోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే మీకు క్రమశిక్షణ తెలియదా అంటూ మండిపడ్డారు.బీట్ గార్డ్ తీరుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సభ్యులు తీర్మానం చేశారు. అతనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# 20 సూత్రాల పథకం

## అమలు చైర్మన్ లంకా దినకర్ ను కలిసిన సబ్ కలెక్టర్



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్16): పశ్చిమ ప్రకాశం పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలోని పి ఆర్ అతిథి గృహానికి చేరుకున్న ఏపి రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్ ను సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# కట్టుకున్న భార్య పై భర్త కర్కశత్వం - కట్టేసి, కొట్టి పైశాచిక ఆనందం

అగ్ని న్యూస్,తర్లుపాడు, (సెప్టెంబర్ 16): తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు గ్రామంలో మానవత్వానికి మాయని మచ్చలా దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యను కట్టేసి, విచక్షణారహితంగా కొడుతూ ఓ భర్త పైశాచిక ఆనందం పొందుతున్నాడు. ముగ్గురు పిల్లల తల్లి అని కూడా చూడకుండా ఆమెపై అమానుషంగా ప్రవర్తిస్తున్నాడు.

## వివరాలు ఇలా ఉన్నాయి..

కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన జి. బాలాజీ కి, భాగ్యలక్ష్మి కి వివాహమై ముగ్గురు సంతానం. కొంతకాలంగా బాలాజీ బార్యాబిడ్డలను వదిలేసి, వేరే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. అప్పటినుండి పిల్లల బాగోగులు, భార్య యోగక్షేమాలను పూర్తిగా గాలికి వదిలేశాడు.భర్త వదిలేయడంతో దిక్కుతోచని స్థితిలో పడిన భాగ్యలక్ష్మి, తన ముగ్గురు పిల్లలను పోషించు కోవడానికి గ్రామంలోనే గేదెలు కాస్తూ, సమీపం లోని హొటళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. అయితే, గ్రామానికి వచ్చినప్పుడల్లా బాలాజీ,



బార్య భాగ్యలక్ష్మి పై దాడికి పాల్పడుతున్నాడు. ఆమె ను శారీరకంగా హింసిస్తున్నారు.

ఇటీవల మళ్ళీ గ్రామానికి వచ్చిన బాలాజీ, భాగ్యలక్ష్మి ని తీవ్రంగా కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆమెను కట్టేసి, కర్రతో విచక్షణారహితంగా దాడి చేస్తూ తన పైశాచికత్వాన్ని ప్రదర్శించాడు. అతని దాడిలో భాగ్యలక్ష్మి కి తీవ్ర గాయాలయ్యాయి. నిస్సహాయురాలైన ఆమె ఆర్తనాదాలు స్థానికులను కదిలించాయి.పిల్లల భవిష్యత్తు కోసం ఒంటరిగా పోరాడుతున్న ఓ మహిళపై జరుగుతున్న ఈ దాడిని గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బాలాజీ పై కఠిన చర్యలు తీసుకోవాలని, భాగ్యలక్ష్మి కి, ఆమె ముగ్గురు పిల్లలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మహిళా సంఘాలు కూడా ఈ ఘటనపై స్పందించి, బాధితురాలికి అండగా నిలవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సహృదయం తో.... రోడ్డు ప్యాచ్ వర్క్ చేసిన కాంట్రాక్టర్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 16): తనకు అవసరం లేదు అయినా ఒక కాంట్రాక్టర్ ప్రజల సమస్యను పరిష్కరించడానికి ముందుకు కదిలాడు.మండల కేంద్రం తర్లుపాడు నుండి మార్కాపురం కు వెళ్ళే ప్రధాన రహదారిలో గుంతలు పడి ప్రయాణీకులు అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వం మార్కాపురం రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న మార్కాపురం నుండి సీతానాగులవరం గ్రామం వరకు టెండర్ ద్వారా రోడ్డు మరమ్మత్తులు చేయగా, సీతానాగులవరం గ్రామం నుండి తర్లుపాడు గ్రామం వరకు గల రోడ్డు కంభం రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉండడం వల్ల పనులు జరగలేదు. దీంతో పలువురు స్థానికులు కాంట్రాక్టర్ సూర్యం ని అడుగగా, ఆయన సహృదయం తో స్పందించి ప్రజల ఇబ్బంది ని గ్రహించి ఉచితంగా ప్యాచ్ వర్క్ తో పనులు చేశారు. దీంతో ప్రజలు, వాహనదారులు కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.




## పోతలపాడులో రైతు ఆత్మహత్యపై అధికారుల విచారణ

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 16): మండలం లోని పోతలపాడు గ్రామంలో రైతు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో తర్లుపాడు తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, ఎస్ఐ బి. బ్రాహ్మ నాయుడు, వ్యవసాయ అధికారి పి. జ్యోష్ణ దేవి పాల్గొన్నారు.వివరాల ప్రకారం  పోతలపాడు గ్రామానికి చెందిన రైతు ఆర్థిక ఇబ్బందులు వ్యవసాయంలో నష్టాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం.రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు మృతుడు ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన అధికారులు, ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంట నష్టాలు, మరియు రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మృతుని కుటుంబానికి అందాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.




## 19న జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం పై సమీక్షా సమావేశం



### హాజరుకానున్న రాష్ట్ర నేతలు షేక్. మస్తాన్ వలి, జి .సత్యేంద్ర బాబు షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

అగ్నిన్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 16):ఈనెల 19వ తేదీ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంపై ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మంగళ వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామస్థాయి నుంచి పార్టీని సంస్థా గతంగా నిర్మాణం చేపట్టడం కోసం గత నెల 9వ తేదీన చీమకుర్తి పట్టణంలో నిర్వహించిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశానికి కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పార్టీ ఇంచార్జ్ గౌతు సత్యేంద్ర బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గంల వారీగా ఇప్పటివరకు మండల కమిటీలు ఏర్పాటుపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని,అలాగే జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికారి యాత్రకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహణపై చర్చించడం జరుగుతుందనీ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గాల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు.  అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సెప్టెంబర్ 19 నాటికి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో ఈ సంవత్సర కాలంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)  నివేదిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు మిరియాల పాలెం సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ట్రంకు రోడ్డు మీద గా బాపూజీ , కాంప్లెక్స్, అద్దంకి బస్టాండ్ వరకు ఓట్ చోరీ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర కు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.కావున రాష్ట్ర పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయ కర్తలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ పరిశీలకులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, విద్యార్థి యువజన మహిళ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బిజెపి 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్ ను కలిసిన బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షేక్ షబానా




అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్16): కంభం చెరువును పరిశీలించేందుకు మార్కాపురం విచ్చేసిన ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్ ను పి ఆర్ అతిథి గృహం నందు బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షేక్ షబానా మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు కృష్ణారావు, సరోజిని, చిన్నయ్య, రామ్నాథ్, టౌన్ కమిటీ సతీష్ తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత



### – గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 16): పరిశుభ్రత ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ తయారుచేసిన "పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత" అనే కరపత్రాన్ని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ పి. కృష్ణమోహన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్, మాట్లాడుతూ మన జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో మన సమాజంలో పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యమైన జీవితం అవసరమని అది సాధించాలంటే మన శుభ్రత మన బాధ్యత అనుకొని మన ఇల్లు మన వీధి మన ఊరు శుభ్రంగా ఉంటే రోగాలు తగ్గుతాయని ఆరోగ్యంగా ఉంటాము సమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాజానికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ చేస్తున్న సేవలు మరువలేనివి అని, వారి సేవలను కొనియాడారు. కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత తో పాటు,ఇంటి చుట్టుపక్కల,సామాజిక ప్రదేశాలలో పరిశుభ్రత పాటించడం మన అందరి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛ భరత్ మిషన్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రజలకు అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,మున్సిపాల్ కార్యాలయం మేనేజర్ ప్రసాద్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,మెప్మా సిబ్బంది రమణమ్మ,దీప్తి, హనీఫా, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, కరాటే మాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్16): పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు మండలంలో బోయలపల్లి, గురిజేపల్లో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని తెలియ జేశారు. గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చునీ తెలిపారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న, పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రస్తుతం ప్రత్తి పంట గూడ, కాయ దశలో ఉంది ఉందనీ మిరప పంటలో ఎకరానికి 15 నుండి 20 జిగురు అట్టలను అమర్చడం ద్వారా తామర పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. మిరప పొలం చుట్టూ రెండు వరసలు జొన్న విత్తడం వలన కూడా రసం పీల్చే పురుగుల బెడద కొంతవరకు తగ్గించవచ్చు. అనంతరం పొగాకు నారు మడిని సందర్శించడం జరిగింది. నారుమడి యజమానితో రైతులందరికీ కూడా తప్పనిసరిగా ఒప్పంద పత్రాలు అందజేయాలని తెలియజేశారు. మండలంలో రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న, మినుము పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ అధికారుల సలహాలతో అరటి సాగు చేపట్టాలి



జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపిచంద్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(సెప్టెంబర్16): ఉద్యాన శాఖ అధికారుల సలహాలతో అరటి సాగు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపిచంద్ తెలిపారు. త్రిపురాంతకం మండలం సోమేపల్లిగ్రామంలో సాగు చేసిన కర్పూర చక్కర కేళి అరటి తోటలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపిచంద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్పూర చక్కర కేళీ రకం టిష్యూ కల్చర్ మొక్కలు సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో నాటిన సాగులో సగం మొక్కలు మాత్రమే గెలలు వచ్చాయని,మిగతా గెలలు రాకుండా పెరిగి పోయాయని చెప్పారు. అక్టోబర్ నెల తరువాత నాటిన తోటల్లో ఈ సమస్య లేదని అన్నారు. అరటి పంట పండించే ఇతర ప్రాంతాల నుంచి శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడిహా తెలుసుకున్నామని తెలిపారు. ఈ కర్పూర చక్కర కేళీ రకం గెల బయటికి వచ్చే సమయంలో గాలులు ఎక్కువగా వీచినప్పుడు సుడితిరిగి గెలలు బయటికి రాకుండా ఆగిపోతాయని,దీనిని చోక్ త్రోట్ అనే ఫిజియోలాజికల్ సమస్యగా శాస్త్రవేత్తలు గుర్తించారని తెలిపారు. కృష్ణాజిల్లా మహానంది తదితర ప్రాంతాల్లో ఈ సమస్య గురించి రైతులకు అవగాహన ఉండడం వలన వారు అక్టోబర్ తర్వాతనే దీన్ని నాటుకుంటూ ఈ సమస్యని అధిగమిస్తున్నారని తెలిపారు. ఈ సమస్య కేవలం ఈ కర్పూర చక్కెర కేళీ రకం లో మాత్రమే వస్తుందని తెలిపారు. మన రైతులకు ఇది కొత్త కాబట్టి అవగాహన లేని కారణంగా ముందుగా నాటు కోవడం వలన ఈ సమస్య వచ్చిందని మొక్కలలో ఎటువంటి లోపం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి జి–9 రకం టిష్యూ కల్చర్ మొక్కలు అనువుగా ఉంటాయని,మార్కెటింగ్ కూడా ఇబ్బంది ఉండదని తెలిపారు. కాబట్టి రైతులు కొత్త రకాలు వేసే ముందు అధికారుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం యర్రగొండపాలెం ఉద్యాన శాఖ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు, సాధించిన పురోగతిని సమీక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈపంట నమోదు ఈనెల ఆఖరికి పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపారు. రైతులకు యూరియా వాడకం గురించి అవగాహన కార్యక్రమాలు, ఉద్యాన పంటలు గురించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బొప్పాయి నుండి టూటీ – ఫ్రూటీ తయారి యూనిట్ సందర్శించారు. ఉద్యాన శాఖ ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు,పండ్ల నుంచి వివిధ ఉత్పత్తుల తయారీ యూనిట్లకు ప్రభుత్వం 35 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. పండ్ల నిల్వకు ఉపయోగించే కోల్డ్ రూమ్ లకు కూడా 35 శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు దంత పరీక్షలు



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్16):ఏపీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు పురస్కరించుకొని బిజెపి నేతలు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు.పట్టణంలోని వివేకానంద మున్సిపల్ పాఠశాల నందు బిజెపి సీనియర్ నాయకులు పివి కృష్ణారావు అధ్యక్షతన పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ డెంటల్ డాక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులకు దంతాలను పరీక్షించి తగిన టూత్ పేస్టులను అందించారు.ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పేద విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, నాయకులు చిన్నయ్య,శ్రీకాంత్, సత్యం,పట్టణ అధ్యక్షులు పాత ఆంజనేయులు,సతీష్ శివప్రసాద్, శేసిరెడ్డి, రాజు యాదవ్, సుజాత, నారాయణమ్మ పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

### జిల్లా స్థాయి టెన్నిస్ బాడ్మింటన్ టోర్నమెంట్ సెలెక్షన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్16): పట్టణం, క్లబ్ రోడ్డులోని టెన్నిస్ కోర్ట్ లో అండర్14, అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ సెలెక్షన్స్ ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి సెలెక్షన్స్ ను ప్రారంభించారు.ఎమ్మెల్యే క్రీడాకారులైన చిన్నారులతో ముచ్చటించి వారికీ అభినందనలు తెలిపారు.క్రీడలు నేటి సమాజంలోని యువతకు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి ఎంతగానో మేలు చేస్తాయని జిల్లా స్థాయిలో జరిగే టోర్నమెంట్ లో ప్రతీ ఒక్కరూ విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల విద్యాధికారులు నాగేశ్వర రెడ్డి, అశ్విన్ కుమార్, బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సిద్దేశ్వర శర్మ, టోర్నమెంట్ సెలెక్షన్స్ నిర్వాహకులు జీ. శోభన్ బాబు, ఎస్ శ్రీనివాసరెడ్డి, సువర్ణ లత, జగజ్జీవన్ కుమార్, ధనలక్ష్మి, షాప్ టెన్నిస్ కోచ్ మురళీ, గిద్దలూరు పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గోన్నారు.





# కమల హైస్కూల్లో ఘనంగా ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్16):పట్టణంలోని స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఎంతో ఘణముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లయ్య విధార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్నీ కూడా మంట్రియల్ ప్రోటోకాల్ ను పాటించాలని, కార్బన్ ఉద్గారాలను తగ్గించుకోవాలని తద్వారా ప్రపంచ మానవాళిని ఈ యొక్క కార్బన్ వాయువులనుండి రక్షించడానికి అదేవిధంగా మానవాళి చర్మ క్యాన్సర్ ముప్పు నుండి బయటపడాలని ఆకాంక్షించారు.పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఓబీనబోయిన రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు కర్బన ఉద్గారాలను తగ్గించుకోవడానికి, కృత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని, ఇల్లు, పాఠశాలలు, పరిశ్రమలలో ఉపయోగించేటువంటి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు మొదలైనటువంటి వాటిని, క్రమబద్ధీకరించుకుంటూ సహజంగా వచ్చేటువంటి గాలిని అందిపుచ్చుకొని తద్వారా క్లోరోఫ్లోరో కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని కోరారు.అదేవిధంగా ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువులతో కూడిన ఒక రసాయన రూపం భూమి యొక్క స్ట్రాటో ఆవరణలో ఉండే ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత వికిరణంలో 97% నుండి 99% వరకు గ్రహిస్తుంది. ఈ పొర లేకపోతే హానికరమైన యూవీ కిరణాలు భూమిపై చేరి చర్మ క్యాన్సర్,కంటి శుక్లాం వంటి రోగాలు,పంట నష్టం, పర్యావరణ వ్యవస్థల విధ్వంసం వంటి అనేక సమస్యలకు దారి తీస్తాయి.కావున ప్రతి ఒక్కరు కూడా వాతావరణ కాలుష్యం, అటవీ నిర్మూలన, అధికంగా వాడే ఎరువులు క్రిమిసంహారక మందులు కూడా ఓజోన్ పనులు దెబ్బతీసేటువంటి కారకాల్లో ఒకటిగా ఉన్నాయి అని తెలుసుకోవాలని ఓజోన్ దినోత్సవం యొక్క ఆవశ్యకతను ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో అవగాహన పెంచి ఓజోన్ పొరను కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించినటువంటి నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.తరువాత విద్యార్థులు ఉపాధ్యాయులకి మొక్కలను బహుకరించి ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగినది.

# పనులలో పురోగతి సాధించాలి

## వెలుగు ఏపిఎం పిచ్చయ్య



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్16): వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న పనులలో వివో ఏలు పురోగతి సాధించాలని వెలుగు మండల ఏపీఎం పిచ్చయ్య కోరారు.స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో మండల వెలుగు సీసీలు, వివో ఏ లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ప్రభుత్వం వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహించే పనులలో త్వరితగతిన లక్ష్యాలను పూర్తిచేసిన వివో ఏ లను అభినందించారు.గ్రామాలలో ప్రతి నెల తప్పనిసరిగా గ్రామ సంఘం సమావేశాలను నిర్వహించి డి ఆ ర్డి ఏ వెలుగు ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సేవలను, రాయితీ రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించాలని తెలిపారు.డ్వాక్రా సంఘాలలో ఉండే ఎస్సీ,ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ సి నాగభూషణం,సీసీలు నాగయ్య, మనోకుమారి,స్వామి,గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు పాల్గొన్నారు.



# నూతన అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ని కలసిన బ్రాహ్మణ సంఘ నాయకులు

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 16): ప్రకాశం జిల్లాకు నూతన అడిషనల్ ఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కొల్లూరు శ్రీనివాసరావు ని కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు మంగళవారం తన కార్యాలయం లో మర్యాదపూర్వ కంగా కలిసి అభినందనలు తెలియజేశారు.బ్రాహ్మణ సంఘ రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, అడ్వకేట్ బోడ పాటి తిరుమల నాగేంద్ర బాబు,డిప్యూటీ తహసీల్దార్ గర్నపూడి ప్రసాదరావు, ధూళిపాళ్ళ వివేకానంద శర్మ,ఆయనను కలిసి సత్కరించారు.



# పోషకాహారం తిందాం ఆరోగ్యంగా ఉందాం

## 17 నుండి అక్టోబర్ 16వరకు పోషకాహార మాసోత్సవాలు – సిడిపిఓ పద్మావతి

అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 16): ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల వలన కుటుంబాల్లో భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తున్నారని ఈ ఉరుకుల పరుగుల జీవితంలో కొందరు ఏం తింటున్నారో కూడా గమనిం చకుండా ఉంటున్నారని చాలామంది బయట దొరికే ఏదో ఒకటి తిని గడిపేస్తున్నారని ఈ క్రమంలో ఆ రోగ్య సమస్యలకు గురవుతున్నారని అలా కాకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతం గా ఉండాలని సిడిపిఓ పద్మావతి తెలిపారు. గర్భవతులు బాలింతలు పిల్లలకు సైతం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందిస్తున్నప్ప టికీ కొంతమంది సమయం లేక మరి కొంతమంది మూఢనమ్మకాలతో ఇంకొందరు అశ్రద్ధతో పూర్తిస్థా యిలో తీసుకునే ఆహారాన్ని తీసుకోలేక సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని అన్నారు.దీంతో రక్తహీ నత పోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఈపరిస్థితిని అధిగమించేందుకు ఈనెల 17వ తేదీ ను ండి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషకాహార మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఈ మా సోత్సవాల్లో భాగంగా బలాన్ని ఇచ్చే పదార్థాల తయారీ తక్కువ, కాలానుగుణంగా లభించే పండ్ల పైఅవ గాహన కల్పించనున్నట్లు సిడిపిఓ పద్మావతి తెలిపారు. గర్భవతులు బాలింతలు పిల్లలో రక్తహీనత ని వారణమాతా శిశు మరణాలను తగ్గించేందుకు పౌష్టికాహారం అందజేయడంపై ప్రతి సంవత్సరం ఐసీడీ ఎస్ పోషకాహారం మహోత్సవాలను నిర్వహిస్తున్నారని ఈ క్రమంలో ఈనెల 17 నుండి పోషకాహారం తయారి పై ఐసిడిఎస్ ప్రాజెక్టు మార్కాపురం పరిధిలోని మార్కాపురం మున్సిపాలిటీ, మార్కాపురం మం డలం, తర్లుపాడు మండలంలోని208 అంగన్వాడి కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహి ంచనున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాగులు సజ్జలు, కొర్రలు ఆరికలు తదితర తృణ ధాన్యాలతో ఎటువంటి పదార్థాలు తయారు చేయవచ్చునని తక్కువ ధరకు కాలానుగుణంగా లభించే ప ండ్లు తినేలా సూచనలు అందించనున్నట్లు తెలిపారు. అంతేగాక మునగాకు వాడకం ద్వారా ఏ ఏ రకా ల వంటకాలు చేయవచ్చు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహించే ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలలో స్థూలకాయ నివారణకు చక్కెర, నూనె వినియోగం తగ్గించడంపై అవగాహన కల్పించేందుకు నిర్ణయించినట్లుతెలిపారు. బాల్య దశ సం రక్షణ విద్య (పోషన్ బి పడాయి బి) లో భాగంగా కథలు బొమ్మల ద్వారా తరగతి లో తల్లిదండ్రులకు పోషకాహారం పై సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను తల్లులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ పద్మావతి కోరారు.

# వైభవంగా స్వర్ణ రథోత్సవం



అగ్నిన్యూస్,శ్రీశైలం(సెప్టెంబర్16): ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి అమ్మవార్లకు స్వర్ణ రథోత్సవం నిర్వహించడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం వేకువజామున స్వామివారికి మ హన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలు నిర్వహించబ డ్డాయి. స్వర్ణ రథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకా లంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడి పంటలతో తులతూగాలని, జనులంద రికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశం లో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్ర జలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనం తరం రథారూఢులైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. అ నంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాలు నడుమ ఉదయం 7: 30 నిమి షాలకు స్వర్ణ రథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నంది మండ పం వరకు తిరిగి అక్కడి నుండి నందిమండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించ డం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయం నృత్యం, నామ సంకీర్తన, భజన కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ స్వర్ణ రథోత్సవంలో కార్యనిర్వా హణాధికారి ఎం శ్రీనివాసరావు తో పాటు అర్చక స్వాములు, వేద పండితులు, పలు విభాగాల అధికారులు పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వై డి పాడు లో ఎస్ జి ఎఫ్ క్రీడలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్16):మండల స్థాయిలో జరగవలసిన ఎస్ జి ఎ ఫ్ క్రీడా పోటీలు జడ్ పి హెచ్ ఎస్ వై డి పాడులో నిర్వహించనున్నట్లు పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు తెలిపారు.మంగళవారం జరిగి న వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ల సమావేశంలో అలాగే పాఠశాల ప్రధానోపా ధ్యాయులను వర్చువల్ మీటింగ్లో సంప్రదించి ఎస్ జి ఎఫ్ క్రీడలు ఏనుగులదిన్నెపా డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18, 19 తారీకు ల్లో నిర్వహించున ట్లు నిర్ణయించడం జరిగింది.ఎస్ జి ఎఫ్ క్రీడలు నిర్వహించుటకు ముందుకు వచ్చి న ఏనుగుల దీన్నే పాడు ప్రధానోపాధ్యాయుడు షేక్ అహమ్మద్ ను ఈ సందర్భం గా యం ఈ ఓ అభినందించారు. క్రీడలు స్పోర్ట్స్, గేమ్స్ పేరిట రెండు విభాగా లుగా జరుగుతాయని, ఈ క్రీడల్లో మండలంలోని 11 ఉన్నత పాఠశాల నుండి అర్హత గల విద్యార్థులను పాల్గొనేటట్లు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ క్రీడల మండల కో ఆర్డినేటర్, వై డి పాడు, పి డి చంద్రయ్య, సానికవరం, గొబ్బూరు, బీ.చర్లోపల్లి ఉన్నత పాఠశాలల పి డి లు శ్రీనివాసులు మంత్రు నాయక్, దేవిబాయి లు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
17 బుధవారం , సెప్టెంబర్ 2025

# అట్టహాసంగా డాక్టర్ కనకదుర్గ పుట్టినరోజు వేడుకలు

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్16): వైయస్సార్సీపి ఇంటిలెక్చువల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పశ్చిమ ప్రాంతంలో స్త్రీల వైద్య నిపుణురాలుగా, రాజకీయరంగంలో రాణిస్తూ ప్రత్యేకంగా పేరొందినడాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక శ్రావణి హాస్పిటల్ నందుడివిజన్లోని పలు గ్రామాల సర్పంచులు, జడ్పిటిసిలు, ప్రముఖ నాయకులు, వివిధ బ్యాంకుల సిబ్బంది బొకేలు అందిస్తూ, శాలువాతో సన్మానిస్తూ కేకును కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం శ్రావణి హాస్పిటల్ అధినేత, శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించిన డాక్టర్ కనకదుర్గ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. అలాగే నెలలో ఒకరోజు పశ్చిమ ప్రాంతంలో మహిళలకుఉచిత వైద్యం అందించడం ఎంతో అభినందనీయమని వారు హర్షం వ్యక్తం చేశారుఈ పుట్టినరోజు వేడుకలలో శ్రావణి హాస్పిటల్ సిబ్బంది తో పాటు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.












ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



ప్రపంచ దేశాలలో భారతదేశానికి ప్రత్యేక స్థానం సాధించి,
ఆర్థిక వ్యవస్థలో ముందుంచి న భారతదేశ ముద్దుబిడ్డ...
మహిళలకు ప్రత్యేక స్థానం అందించి,
దేశ ప్రజల ఆధారాభిమానాలు పొంది ప్రత్యేక స్థానంలో నిలబడిన



# మన దేశ ప్రధాని
# శ్రీ నరేంద్ర మోడీ గారికి
# జన్మదిన శుభాకాంక్షలు...

మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో
వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...




HAPPY BIRTHDAY
PRIME MINISTER OF INDIA
# NARENDRA MODI JI

మీ ... **షేక్ షబానా**
భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు.. మార్కాపురం..


ప్రపంచ దేశాల ముందు మనదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి,
రాజకీయ, ఆర్ధిక రంగాల్లో దేశ ఖ్యాతిని ఇనుమడింప చేసిన నాయకులు,
మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ నరేంద్ర మోడీ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
పాదర్తి ఆంజనేయులు
పట్టణ అధ్యక్షులు, మార్కాపురం


తన దూరదృష్టి తో ప్రపంచ దేశాల ముందు
మనదేశ ప్రతిభ ను చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి,
రాజకీయ, ఆర్థిక రంగాల్లో దేశ ఖ్యాతిని
ఇనుమడింప చేసిన నాయకులు, మన ప్రియతమ ప్రధాన మంత్రి
పి.వి.కృష్ణారావు గారు
మార్కాపురం నియోజకవర్గ బి.జె.పి అసెంబ్లి ఇన్‌చార్జి
శ్రీ నరేంద్ర మోడీ గారికి
హృదయపూర్వక
పుట్టినరోజు
శుభాకాంక్షలు...
శ్రీ శాతరాజు పల్లి ప్రవీణ్
డైరెక్టర్ : ఎయంసీ,మార్కాపురం.


ఈ సంవత్సరం నీవు తలపెట్టిన
అన్ని పనులలో విజయం సాధించాలని
అధ్యాత్మికంగా వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించే శక్తిని
ప్రసాదించమని ఆ భగవంతున్ని వేడుతూ
మా మిత్రుడు ...
భరత్ సింగ్ కి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ సి.హెచ్. అశోక్ కుమార్
శ్రీ గుమ్మానాగార్జున యాదవ్
అగ్ని స్టాఫ్ రిపోర్టర్




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)